నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్
నారాయణపేట

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES



ఇరువర్గాలతో మాట్లాడుతున్న పోలీసులు

## కాంగ్రెస్ నేతల.. అసత్య ప్రచారం

- పీయూ విద్యార్థుల మాటున ఫేక్ కరపత్రాల పంపిణీ
- కూలి డబ్బులు చెల్లించి రంగంలోకి దింపిన హస్తం పార్టీ నేతలు
- బీఆర్ఎస్ నేతల అడ్డగింపుతో వెలుగులోకి..
- ఇరువర్గాల మధ్య తోపులాట

వివరాలు 5లో..

- ముగిసిన నామినేషన్ల పర్వం
- 31 మంది అభ్యర్థుల ఉపసంహరణ
- 12 నియోజకవర్గాల్లో పోటాపోటీ
- కాంగ్రెస్, బీజేపీకి రెబల్స్ బెడద

# 173 మంది రేసులో..

- ఐదు చోట్ల త్రిముఖ పోరు
- ఏడు చోట్ల ముఖాముఖి
- ఇండిపెండెంట్ అభ్యర్థులను పట్టించుకోలే..
- జడ్చర్ల బరిలో ట్రాన్స్‌జెండర్
- ఇక ప్రచారంపై అభ్యర్థుల దృష్టి

వివరాలు 5లో..

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. బుధవారం నాటికి 31 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 173 మంది బరిలో నిలిచారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 32 మంది, నాగర్‌కర్నూల్‌లో అత్యధికంగా 77 మంది, నారాయణపేటలో 18 మంది, జోగుళాంబ గద్వాలలో 33 మంది, వనపర్తి జిల్లాలో 13 మంది పోటీలో మిగిలారు. కల్వకుర్తి స్థానం నుంచి అత్యధికంగా 24 మంది పోటీలో ఉండగా.. పేట నుంచి ఏడుగురు మాత్రమే ఉన్నారు. ప్రక్రియ సజావుగా ముగిసిందని ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించారు. ఐదు చోట్ల త్రిముఖ, ఏడు చోట్ల ముఖాముఖి పోరు కొనసాగనున్నది. మహబూబ్‌నగర్, కల్వకుర్తి, నారాయణపేట, మక్తల్ , కొల్లాపూర్ సెగ్మెంట్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య ట్రయాలింగ్ పోటీ ఉండనుండగా.. మిగతా ఏడు నియోజకవర్గాల్లో నువ్వా.. నేనా అన్న రీతిలో ఉండనున్నది. అయితే ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కారు స్పీడ్‌ను అందుకోలేక మిగతా పార్టీలు వెనుకబడిపోయాయి.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

| నియోజకవర్గం | బరిలో ఉన్న అభ్యర్థులు |
|---|---|
| మహబూబ్‌నగర్ | 15 |
| జడ్చర్ల | 15 |
| దేవరకద్ర | 12 |
| నాగర్‌కర్నూల్ | 15 |
| కల్వకుర్తి | 24 |
| అచ్చంపేట | 14 |
| కొల్లాపూర్ | 14 |
| నారాయణపేట | 07 |
| మక్తల్ | 11 |
| గద్వాల | 20 |
| అలంపూర్ | 13 |
| వనపర్తి | 13 |
| **మొత్తం** | **173** |



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ రవి నాయక్





మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హారతి పడుతున్న మహిళలు



న్యూగంజ్‌లో ప్రచారానికి హాజరైన ప్రజలు

- హైదరాబాద్‌కు దీటుగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దాం
- గడిచిన పదేండ్లల్లో జరిగిన ప్రగతిని గమనించాలి
- ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలను పట్టించుకోవద్దు
- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

12

## అభివృద్ధే అభిమతం

అభివృద్ధే తమ అభిమతమని.. డెవలప్ చేసేందుకు ఎంత దూరమైనా వెళ్తామని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో, హన్వాడలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేండ్లల్లో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకొని మంచి చేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలని కోరారు.

*- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్*

## ప్రజలు మెచ్చిన బీఆర్ఎస్

- జనాలకు చేతినిండా పనులు
- బతుకుదెరువు ఇచ్చిన ప్రభుత్వానికి అండగా నిలవాలి
- రైతు పాలన కావాలా.. రాక్షస పాలన కావాలా..?
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

12



పెద్దమునగల్‌చేడ్‌లో మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

## రేవంత్‌రెడ్డి.. ఖబడ్దార్

- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఓపిక పడుతున్నాం
- కాంగ్రెస్‌కు కొడంగల్‌లో ఓటమి ఖాయం
- సర్జఖాన్‌పేట్ దాడిని ఖండిస్తున్నాం
- మా జోలికి వస్తే ఊరుకునేది లేదు..
- భూగర్భ శాఖ మంత్రి మహేందర్ రెడ్డి

12